# ఆంధ్రభూమి


సచిత్ర మాసపత్రిక

ఆంధ్రభూమి మాసపత్రికకి పంపించే మినీ నవల రాత ప్రతి 100 నుంచి 120 పేజీలలోపు ఉండాలి. కాగితానికి ఒకవైపే రాసి పంపించాలి. కొట్టివేతలు, దిద్దుబాట్లు లేకుండా [illegible] నీట్‌గా, స్పష్టంగా ఉండాలి. రచనలు ఎంపిక కాని పక్షంలో తిప్పి పంపేందుకు తగినంత పోస్టేజీతో సొంత చిరునామాగల కవరును జత పరచాలి.

ఈనెల మినీ నవల

# లెక్చరర్ శ్రీనివాస్

- అమరవాది రామచంద్రమూర్తి




ఆంధ్రభూమి
సచిత్ర మాసపత్రిక

ఆంధ్రభూమి మాసపత్రికకి పంపించే మినీ నవల రాత ప్రతి 100 నుంచి 120 పేజీలలోపు ఉండాలి. కాగితానికి ఒకవైపే రాసి పంపించాలి. కొట్టివేతలు, దిద్దుబాట్లు లేకుండా స్క్రిప్టు నీట్‌గా, స్పష్టంగా ఉండాలి. రచనలు ఎంపిక కాని పక్షంలో తిప్పి పంపేందుకు తగినంత పోస్టేజీతో సొంత చిరునామాగల కవరును జత పరచాలి.

ఈనెల మినీ నవల

# లెక్చరర్ శ్రీనివాస్

- అమరవాది రామచంద్రమూర్తి







కొామర్స్ లెక్చరర్ శ్రీనివాస్ రెండో సంవత్సరం బి.కాం. విద్యార్థులకు తదేక దీక్షగా బాలెన్స్ షీట్ గురించి వివరిస్తున్నాడు. స్టూడెంట్స్ కూడా శ్రద్ధగా వింటున్నారు. కాలేజి ప్రిన్సిపాల్ మోహన్‌రావుగారు కాలేజీలో రౌండ్స్ తీసుకొంటూ శ్రీనివాస్ క్లాసుకి వచ్చారు. శ్రీనివాస్ ఆయనను గమనించలేదు. స్టూడెంట్స్ "సార్! ప్రిన్సిపాల్‌గారు వచ్చారు" అని చెప్పారు. అప్పుడు శ్రీనివాస్ ప్రిన్సిపాలుని చూసి "సారీ సార్! నేను చూడలేదు" అన్నాడు.

"యు ఆర్ ఎ రియల్ టీచర్. ఐ లైక్ ఇట్. ఈ మధ్య కొంతమంది స్టూడెంట్స్ ఎటెండెన్స్ టైముకి రావటం, వెంటనే వెళ్ళిపోవటం చేస్తున్నారు. మీరు ఎటెండెన్స్ తీసుకొన్నారా?"

"లేదు సార్. మీరు చెప్పింది నేను కూడా గమనించాను. అందుకనే నేను ఎటెండెన్స్‌ను ఒక పర్టిక్యులర్ టైములో తీసుకోవటం లేదు. ఒకసారి ముందుగా, ఒకసారి మధ్యలో, ఒకసారి చివరలో తీసుకొంటాను. దాని వలన అటువంటి వాళ్ల ఆటలు కొంతవరకు కడతాయి" శ్రీనివాస్ చెప్పాడు.

"యు ఆర్ రైట్, అలాగే తీసుకోండి. ఈ పద్ధతి మిగతా లెక్చరర్స్" కూడా చెప్పవచ్చు. ఇంకొకటి, లేట్ కమర్సుని ఎలో చేయకండి. నా దగ్గరికి పంపండి" అని చెప్పి వెళ్ళారు ప్రిన్సిపాల్.

ప్రిన్సిపాల్ వెళ్ళిన ఐదు నిమిషాలలోనే వెంకట్ అనే స్టూడెంట్ చాలా నిర్లక్ష్యంగా లెక్చరర్ పర్మిషన్ అడగకుండా క్లాసులోకి ప్రవేశించాడు.

శ్రీనివాస్ "వెంకట్! క్లాసులోకి వచ్చే ముందు లెక్చరర్ పర్మిషన్ అడగాలని తెలియదా" అన్నాడు.

వెంకట్ చూయింగ్ గం నములుతూ "ఏండీ సార్! అడిగేది. నేను ఫీజు కట్టాను. క్లాసులోకి వెళ్ళటం నా హక్కు. నేను ఎవరి పర్మిషన్ అడగాల్సిన అవసరం లేదు" అన్నాడు.

"నీవు చెప్పింది నిజంగా నిజం. ఫీజు కట్టావు కనుక క్లాసులోకి రావటం నీ హక్కు. కాని హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయి. ఫీజు కట్టావు కనుక, ఆ డబ్బులు వృధా కాకుండా చూసే బాధ్యత కూడా నీదే. అంటే క్లాసుకి టైముకి వచ్చి లెసన్స్ వినటం నీ బాధ్యతే. ఇప్పుడే ప్రిన్సిపాలుగారు చెప్పారు. లేటు కమర్సుని రానివ్వద్దని. ఒకసారి ఆయనను కలు."

"నేను ప్రిన్సిపాలుని కలవను సార్. క్లాసులోకి వచ్చి కూర్చుంటాను. కావాలంటే మీరు ప్రిన్సిపాలుకి రిపోర్ట్ చేయండి" కవ్విస్తున్నట్లుగా అన్నాడు వెంకట్.

ఇటువంటి పరిస్థితులలోనే లెక్చరర్ సహనం, నేర్పు, సమయస్ఫూర్తి చూపించాలి. ఎదురు తిరిగిన విద్యార్థి చిన్నపిల్లవాడు కాదు, దండించటానికి.

సార్, ఏం అంటాడా మిగిలిన పిల్లలు అంతా కుతూహలంగా చూస్తున్నారు. శ్రీనివాస్ కోపం తెచ్చుకోలేదు. గట్టిగా అరవలేదు. నవ్వాడు "చూడు వెంకట్, నీవు నా స్టూడెంటువి. అంటే నా పిల్లవాడివి. నా పిల్లవాడు నా మాట వినటం లేదని ప్రిన్సిపాలుకి చెప్పుకోవటం నాకు ఘోరమైన అవమానం. అంతకంటే నేను నా జాబ్‌కి రిజైన్ చేయటం బెటర్. నీవు నా మాట వినకపోతే లోపం నీది కాదు. లోపం నాది. నా మీద నాకు గౌరవం ఉండేటట్లుగా నా ప్రవర్తన లేదన్నమాట. నా ప్రవర్తనను ఇంకా మెరుగు పరచటానికి ప్రయత్నం చేస్తాను. మంచిది, వెళ్లి కూర్చో" అన్నాడు.

వెంకట్ కళ్ళలో తప్పు చేసిన ఫీలింగ్ కనిపించింది. ఆ ఫీలింగ్‌తో పాటు ఆశ్చర్యం కూడా కనిపించింది. కాసేపు వెంకట్‌కి ఏం మాట్లాడాలో అర్థం కాలేదు.

"సారీ సార్! మీరంటే నాకు చాలా గౌరవం. ప్రిన్సిపాల్ చెప్పారని కాదు, మీరు చెప్పారని నేను బయటికి వెళ్తున్నాను" ఒక నిముషం తరువాత అన్నాడు వెంకట్.

"అలా అనవద్దు వెంకట్. మీ మాటలలో చెప్పాలంటే కాలేజి అనేది ఒక కుటుంబం లాంటిది. ప్రిన్సిపాల్ హెడ్ ఆఫ్ ది ఫామిలి. ఎవరికి వారు నా ఇష్టం వచ్చినట్లు ఉంటానంటే మొత్తం వ్యవస్థ దెబ్బ తింటుంది. మనం అంతా ఒక క్రమ శిక్షణలో మెలగాలి. ఇదంతా మీకు తెలుసు. కాని మీకు తెలుసని మీకు తెలియదు" అన్నాడు శ్రీనివాస్.

వెంకట్‌తోపాటు పిల్లలంతా నవ్వారు "సార్! క్షమించండి. నెక్స్ట్ క్లాస్ నుండి నేను ఎలా ఉంటానో మీరే చూద్దురుగాని" అన్నాడు. శ్రీనివాస్ "ఓకె ఇప్పుడు వెళ్లు" అన్నాడు. వెంకట్ వెళ్ళగానే పిల్లలంతా చప్పట్లు కొట్టి అభినందించారు. శ్రీనివాస్ వాళ్ళని వారిస్తూ "ఇది నాకు విజయం కాదు. అలా అని అపజయమూ కాదు.

"ఒక టీచర్ జీవితంలో మరువలేని రోజు. మంచిరోజు, చెడ్డరోజు రెండూ మరువలేనివే. వెంకట్‌లో మార్పు వస్తే అప్పుడు అది విజయం అవుతుంది. చూద్దాం. మేము మీకు పాఠాలు చెప్పటమే

మధ్య ఉండకూడదు. ఎందుకంటే ఇప్పుడు మీకు స్కూటర్ ఇస్తే రేపు ఇంకొకడు అడుగుతాడు. ఎల్లుండి మరొకడు. నా దగ్గర తమ పలుకు బడిని టెస్ట్ చేయడానికి రోజూ అడగటం మొదలు పెడతారు. ఏ రోజు నేను ఎవరికి ఇవ్వకపోయినా ఆ రోజు అతనికి శత్రువును అవుతాను. అందరికీ ఇచ్చాడు. నేను అడిగితే ఇవ్వలేదు, ఏం పుట్టిందో అంటాడు. ఇదంతా నాకు అవసరమా. నిజంగా మీకు ప్రాణం పోయేటంత అవస రమైతే తీసుకో'' అంటూ స్కూటర్ కీని జేబులో నుంచి తీసి ఇవ్వబో యాడు.

"మీరు చెప్పింది నిజమే సార్. అంత అవసరం కాదు. వస్తాను, నమస్తే సార్'' అంటూ వెళ్ళిపోయాడు రంజిత్.

ఇదంతా గమనించిన మూర్తిగారు "శ్రీనివాస్! నీ మాటలతో బాగా మెస్మరైజ్ చేస్తావే. ఆ రంజిత్‌గాడు పక్కా వెధవ. మొన్న వాడిని కాంటీన్ దగ్గర సిగరెట్ కాలుస్తుంటే చూసాను. నన్ను చూసి దానిని పారేయ కుండా వెనక దాచాడు. నాకు బాగా కోపం వచ్చింది. నేను దగ్గరికి వెళ్ళి బుద్ధి ఉందా అని అడిగాను. వాడు సిగరెట్‌ను వెనక నుంచి తీసి పాగ పీల్చి లేదు సార్ అంటూ వదిలాడు. వెంటనే అక్కడి నుంచి వచ్చేసాను. నాకు చాలా బాధ వేసింది. రెండు రోజులు చికాకు పడ్డాను. ప్రిన్సిపాల్‌కు చెప్పాను కూడా. యాక్షన్ తీసుకొంటా అన్నాడు. కాంటీన్ దగ్గర సిగరెట్లు కాల్చకూడదని ఒక నోటీస్ పంపాడు. అదీ ఆయన నిర్వాకం'' అన్నాడు.

శ్రీనివాస్ "సార్! మీరు నా కంటే ఎంతో సీనియర్. నేను మీకు సలహా ఇవ్వవచ్చునా'' అని అడిగాడు.

మూర్తిగారు "అయ్యో! తప్పకుండా'' అన్నాడు.

"చూడండి సార్! ఎవరితో అయినా చిన్నపాటి గొడవ పడినా ఆ రోజు మనకు ప్రశాంతత ఉండదు. రైలు లేక బస్ ప్రయాణంలో పక్క వాడితో గొడవ పడితే, ఆ గొడవ ఆ ప్రయాణం పూర్తి అవటంతోనే ముగుస్తుంది. కాని పక్క ఇంటి వాడితో తగాదా వస్తే ఆ తగాదాకు అంతం ఉండదు. ఒకరినొకరు సాధిద్దామనే నిరంతర ప్రయత్నంలో ప్రశాంతతను కోల్పోతాం. అయితే ఏ తగాదా అయినా ఇష్యూ బేస్డ్‌గా ఉండాలి. అంటే ఆ విషయం వరకే పరిమితం అవ్వాలి. మిగిలిన విష యాలలో కలిసి పోవాలి. అప్పుడు ఆ తగాదా విషయం కూడా నెమ్మ దిగా పరిష్కారం అవుతుంది. అటువంటప్పుడు రిటైర్ అయేవరకు జీవితం గడపవలసిన స్టూడెంట్స్‌తో గొడవ పడుతుంటే మనకు ప్రశాంతత ఎలా ఉంటుంది. మీరు ఇందాక చెప్పిన సందర్భంలో తను సిగరెట్ తాగుతుంటే మీరు చూసారని వాడికి తెలుసు. అందుకే సిగరెట్‌ను వెనక దాచాడు. అంటే వాడి దృష్టిలో మీకు గౌరవం ఇచ్చా డన్న మాట. మరి మీరేం చేసారు. వాడి దగ్గరికి వెళ్ళి మరి రెచ్చగొ ట్టారు. నేను వాడిని సమర్థించటం లేదు. మీరు తరువాత ఎప్పుడైనా వాడిని పిలిచి ఒరే నీవు సిగరెట్‌ను తాగటం లేదు. అదే నిన్ను తాగు తోంది. నీకు ఒళ్ళు, ఇల్లు రెండూ గుల్ల అని నెమ్మదిగా చెపితే వింటాడు. మీ మీద గౌరవం పెరిగేది కదా'' అన్నాడు.

"నిజమేనయ్యా. ఇదంతా నేను ఆలోచించలేదు. కోపంగా వాడిని మందలిద్దామని అనుకొన్నాను.''

"సార్! ఒకటి చెప్పనా. తల్లిదండ్రులు మందలిస్తుంటేనే పిల్లలు ఎదురు తిరుగుతున్నారు. మనం తిడితే ఊరుకొంటారా. విలువలు మారుతున్నాయి. మన గౌరవం మనమే నిలబెట్టుకోవాలి. మన మాటలే మనకు ఆయుధాలు. అవతలివాడిని నొప్పించటానికి కాదు, ఒప్పించటానికి మనం మన వాక్చాతుర్యాన్ని ఉపయోగించాలి. ఉద్రే కపడి కోపం తెచ్చుకుంటే పిల్లలతో లాభం లేదు. ఎందుకంటే మనకు జీవనోపాధి మన అధ్యాపక ఉద్యోగం. ఆవేశపడకుండా నవ్వుతూ, నవ్విస్తూ పిల్లలతో మెలగాలి.''

"శ్రీనివాస్, నీ దగ్గర చాలా తెలుసుకోవాలయ్యా.''

"అదేం లేదు సార్. మీరు నా కంటే ఇరవై సంవత్సరాలు పెద్దవారు. మీరు కాలేజీలో చదివినప్పటి పరిస్థితులు ఇప్పుడులేవు. లేని బాధ పడి ప్రయోజనం లేదు. వస్తాను సార్'' అంటూ తన టేబుల్ దగ్గరికి వెళ్ళాడు.

అప్పటికే హిస్టరీ ప్రసాదు టేబుల్ దగ్గర పిల్లలు సార్‌ని క్లాస్ మొదలై పదిహేను నిముషాలైంది రమ్మని పిలుస్తున్నారు. హిస్టరీప్ర సాదు చాలా సీనియర్. ఇంకో మూడేళ్ళ సర్వీసు ఉంది. క్లాసులకు రెగ్యులర్‌గా వెళ్ళడు. పిల్లలు వచ్చి బతిమాలి తీసికెళ్లారు. వెళ్తే మాత్రం అద్భుతంగా చెపుతాడు. ఇక పుస్తకాలు చదివే అవసరం ఉండదు. ఇప్పుడు కూడా పిల్లలు వచ్చి అడుగుతున్నారు. ఆయన "ఏమిట్రా మీగోల ముప్పై రెండేళ్ళ నుంచి పాఠాలు చెపుతున్నాను. ఇంకా చెప్పాలా?'' అన్నాడు ప్రసాదు.

"ముప్పై రెండేళ్ళ నుంచి జీతం తీసుకోవట లేదా? ఇంకా జీతం కావాలంటే క్లాసులకు పోవాల్సిందేగా బావా'' అన్నాడు రామలింగం. ప్రసాదు, రామలింగం ఇద్దరూ సమ వయస్కులు. ఒకరి మీద ఒకరు జోకులు వేసుకొంటారు.

"పోవో డ్రామా లింగం. నీవు క్లాసుకి వెళ్ళినా, నేను వెళ్లక పోయినా ఒకటే.''

"అదెల్లా''

"అర్థం చేసుకో బావా, అన్నీ వివరిస్తే బాగుండదు'' అన్నాడు ప్రసాదు నవ్వుతూ. రామలింగం ఏదో గొణుక్కున్నాడు.

మొత్తానికి అరగంట ఇంకా ఉండగా పిల్లలు ప్రసాదుని క్లాసుకి తీసికెళ్ళగలిగారు. శ్రీనివాస్ తన సీట్లో కూర్చుని మూడోపీరియడ్‌లో చెప్పాల్సిన పాఠంను ఒకసారి చూద్దామని బుక్‌ని తెరిచాడు. అప్పుడే అటెండర్ దాసు సారూ అంటూ వచ్చి చేతులు నలుపుకొంటూ నిల బడ్డాడు. ఏమిటి దాసూ అని అడిగాడు శ్రీనివాస్

"ఆ... ఏముంది, అప్పు కావాలేమో'' అన్నాడు కామర్స్ లింగా రెడ్డి. ఈ దాసు అప్పుల అప్పారావు. తాగుడు అలవాటు ఉంది. అప్పు చేసి అడిగితే ఎప్పుడో ఇస్తాడు. అడగకపోతే కన్వీనియంట్‌గా మరచి పోతాడు.

"అంతేనా'' అడిగాడు శ్రీనివాస్.

"ఔను సార్. పిలగానికి జ్వరం వచ్చింది. డాక్టర్‌కు చూపించాల.






నా తాన అప్పుల్ పైసల్ లేవ్. ఒక అయిదు వందలు ఇవ్వండి. జీతాలు పడగానే ఇస్తాను.''

"అంతా అబద్ధం. దాసుకి తాగుడు ఎక్కువైంది. ఇవ్వొద్దు శ్రీని వాస్'' అన్నాడు లింగారెడ్డి.

"అమ్మతోడు సార్, తాగటానికి కాదు. మీరు పైసలు ఇవ్వకపోతే పిలగాడు చచ్చిపోతాడు సార్''



కూర్చోండి అని అనౌన్స్ చేసారు. ఒక ఇరవైమంది మాత్రమే లోపలికి వచ్చారు. ఆ సెషన్ తీసుకోవటానికి ఎకనామిక్స్ ప్రొఫెసర్ వచ్చారు. ఆయన టాపిక్ ద్రవ్యోల్బణం. కో ఆర్డినేటర్ అటెండెన్స్ రిజిస్టర్ తీసుకొచ్చి సంతకాలు పెట్టమన్నాడు. పొద్దున్న పెద్దాంగా అన్నారు కొందరు. కో ఆర్డినేటర్ "ఇప్పుడు చూడండి. ఐదుగురు మిస్సింగ్. ఇలా అయితే ఎలా? రేపటి నుంచి ప్రతి సెషన్‌కు అటెండెన్స్ తీసుకొటాను. మనం అందరం లెక్చరర్లం. మనమే రెగ్యులర్‌గా లేకపోతే ఎం చేయాలి? అందులోనూ మొదటి రోజునే ఇలా చేయటం ఏమీ బాగా లేదు" అన్నాడు. ఇంతలో ఆ మిస్సింగ్ వాళ్ళు కూడా వచ్చారు. కో ఆర్డినేటర్ వాళ్ళకి గట్టిగానే చెప్పాడు. వాళ్ళు సారీ చెప్పి గొణుక్కున్నారు. ఈవెనింగ్ రెండో సెషన్ కూడా పూర్తి అయేటప్పటికి సాయంత్రం ఐదు దాటింది. పార్టిసిపెంట్స్ అందరూ పెద్ద బరువులు మోసినట్లు మొహాలు పెట్టి బయటకు వచ్చారు. రిఫ్రెషర్ కోర్స్ అంటే ఏమిటో అందరికి అర్థమైంది. అందరూ అలసిపోయి ఉన్నారు. నెమ్మదిగా హాస్టలుకి వెళ్ళారు. అది విశాఖ వాతావరణం. సముద్రపు ఒడ్డు. అందువలన గాలిలో తేమ ఎక్కువ. ఉష్ణోగ్రత తక్కువ ఉంటుందిగాని విపరీతంగా చెమటలు పడతాయి. అందులోను విశాఖ బయటి వాళ్ళకి ఈ చెమటల ప్రాబ్లం మరీ ఎక్కువ. పార్టిసిపెంట్స్ అందరికి ఎప్పుడు స్నానం చేద్దామా అని ఉంది. మొత్తానికి అందరూ స్నానాలు చేసి హాస్టల్ బయట కూర్చున్నారు. రమణారావు అనే ఆయన "ఇదెక్కడి రిఫ్రెషర్ కోర్స్‌రా నాయనా. ఇలా ఉంటుంది అని తెలిస్తే అసలు వచ్చే వాడిని కాదు" అన్నాడు

"నేనూ తిటో" అన్నాడు ఇంకోసారు. "మనమంతా ఎందుకు వచ్చాం. సర్వీసు అయే లోపల నాలుగు రిఫ్రెషర్ కోర్సులు పూర్తి కావాలని రూలు. పూర్తి కాకపోతే యు.జి.సి. వాళ్ళకి పెన్షన్ రాదుట. అందువలన కదా మనం వచ్చింది. లేకపోతే దీని మీద ప్రేమతో వచ్చామా?"

"ఔనౌను, అందుకే వచ్చాం. అందులో సందేహం లేదు" అందరూ ఏకీభవించారు.

"కదా. ఐఫ్ కెనాట్ బి క్యూర్డ్ మస్ట్ బి ఎండ్యూర్డ్. అందువలన మనం కోర్సును ఎంజాయి చేయగలిగితే మంచిది." అన్నాడు ఇంకొకాయన.

"కరెక్ట్" అన్నాడు శ్రీనివాస్.

"ఏం కరెక్ట్. ఓ పక్క చస్తుంటే"

"దానికి కారణం ఏమిటంటే, మనమంతా చెప్పటానికే అలవాటు పడ్డాం, వినటానికి కాదు. మొత్తం నాలుగు సెషన్లు, అంటే ఆరు గంటలు కేవలం వినాలి అంటే మనకు నరకమే. కాదనను. కాని మనకు తప్పదు కనుక మనం స్టూడెంట్స్‌గా మారి వాళ్ళు ఇచ్చే లెక్చర్లలో ఇన్వాల్వ్ కావాలి. అంతేకాదు, వాళ్ళతో ఇంటర్ యాక్షన్ ఎక్కువ చేయాలి. వాళ్ళని తెలిసిన ప్రశ్నలు వేయాలి. ఒకసారి మన పి.జి. చదివిన రోజులను గుర్తు చేసుకొందాం" అన్నాడు ఒక సీనియర్. అందరూ సరే అని హోటలుకు బయల్దేరారు.


శ్రీనివాస్ రూంమేట్‌గా ఉన్న సాంబమూర్తి వీళ్ళతో కలవలేదు. ఆయన తిరిగి తొమ్మిది దాటాక వచ్చాడు. ఎక్కడికి పోయారు సార్ అంటే సింహాచలం వెళ్లాను అని చెప్పాడు. విశాఖలో ఉన్నన్ని రోజులు ప్రతి రోజు సింహాచలం వెళ్తానని నడచి కొండ ఎక్కుతానని చెప్పాడు. అంతే కాదు తాను ప్రతిరోజు రాత్రి వండిన ఆహారం తిననని, పచ్చి కాయగూరలను మాత్రమే తింటానని చెప్పి తను తెచ్చిన దొండకాయలను, వంకాయలను చూపించి కసాపిసా తినటం మొదలుపెట్టాడు. ఆయన తిండి పార్టిసిపెంట్స్ అందరికీ వార్తే అయింది. శ్రీనివాస్‌కి రకరకాల మనుషులని అబ్జర్వ్ చేయటానికి ఈ కోర్స్ ఒక వేదిక అయింది. తిరుపతి నుంచి వచ్చిన రాజు, కృష్ణగార్లు శ్రీనివాస్ అందరికంటే చిన్నవాడని సరదాగా టీజ్ చేయటం మొదలుపెట్టారు. శ్రీనివాస్ రెండు రోజులు ఊరుకొని తరువాత ఘాటుగా రిటార్ట్ చేయటంతో తగ్గారు. క్లాసులు బోరు కొట్టకుండా ఉండాలంటే, ప్రొఫెసర్లను ప్రశ్నలు వేయటం, అభిప్రాయాలు చెప్పటం, వీలయితే జోకులు వేయటం కొంతమంది మొదలు పెట్టారు.

ఆ విధంగా కొంత ఆసక్తిని అందరిలో క్రియేట్ చేయగలిగారు. కాని ఈవెనింగ్ ఫస్ట్ సెషన్‌లో మాత్రం లంచ్ చేసి వస్తారేమో, పది శాతం మంది నిద్రపోయేవారు. అరవై శాతం మంది ఆవలింతలు పడేవారు. మిగిలిన వాళ్ళు లెక్చర్ వింటున్నట్లు నటించేవారు. ఒకరోజున సన్నగా గురక వినపడింది. ప్రొఫెసర్ ముందు పట్టించుకోలేదు. కానీ పటికి గురక పెద్దదై, అది ప్రశ్న ఇది జవాబు పద్ధతిలో కొనసాగింది. ప్రొఫెసర్ చెప్పటం మానేశాడు. కాసేపు శ్రద్ధగా విని ఆయన ఎంత అదృష్టవంతుడండి, నేను ఇంత హాయిగా నిద్రపోయి ఎన్నాళ్ళు అయిందో అన్నాడు. క్లాసంతా ఒకటే నవ్వులు. ఇంత గోల అవుతున్నా ఆయన లేవ లేదు. అప్పుడు ప్రొఫెసర్‌కి భయం వేసింది. ఆయనకు ఏమైనా ప్రాబ్లమేమో, మొహం మీద నీళ్ళు చల్లండి అన్నాడు. ఎవరో గ్లాసుడు నీళ్ళు చల్లాడు. ఆయన ఉలిక్కిపడి లేచి, ఇవాల్టి క్లాసులు అయిపోయినాయా అని గాభరాగా అడిగాడు. లేదు ఇంకో క్లాసు ఉంది, మీరు పడుకోండి అని పక్కాయన అన్నాడు.

ఇక చూడండి, క్లాసు హాలు నవ్వులతో పగిలిపోయింది. అప్పటికి తెలిసింది. ఆయనకు తన నిద్ర సంగతి. సిగ్గుతో తల దించుకున్నాడు. మిగిలిన రోజులన్నీ అందరూ ఆయనను హాయిగా నిద్రపోండి, కానీ గురక మాత్రం పెట్టద్దు, పెట్టినా సౌండ్ లేనిగా పెట్టండి అని సలహాలను ఇచ్చారు. మొదట్లో ఉడుక్కునేవాడు. తరువాత అలాగే అంటూ నవ్వటం మొదలుపెట్టాడు. విచిత్రం ఏమిటంటే ఆయన ఉడుక్కుంటుంటే చెప్పినవాళ్ళు, నవ్వటం మొదలుపెట్టాక చెప్పటం మానేశారు.

ప్రతి ఆదివారం రోజున శెలవు. పార్టిసిపెంట్స్ సినిమాలకో, బంధువుల ఇంటికో వెళ్ళేవాళ్ళు. కోర్స్‌లో భాగంగా ఒకరోజు హార్బర్‌లో షిప్ బిల్డింగ్ పోటుకి తీసికెళ్లారు. అలాగే స్టీలుప్లాంటుకి కూడా వెళ్ళారు. వాటిని చూస్తే పార్టిసిపెంట్స్ అందరికి తమకు ఉన్న పరిజ్ఞానం ఎంత తక్కువో అని అనుకొన్నారు. కొన్నివేల టన్నుల బరువును మోసే షిప్‌ను నిర్మించటానికి ఎంత ప్రణాళిక కావాలో, ఎంత మందిని ఆర్గనైజ్ చేయాలో కదా అనిపించింది. నీటితో నిండి ఉన్న డ్రై డాక్‌లోకి షిప్‌ని మళ్ళించి, తరువాత నీటిని మొత్తం తోడివేసి, అప్పుడు రిపేర్లు మొదలుపెడతారు.

రిపేర్లు పూర్తి అయినాక డ్రై డాక్‌ను మళ్ళీ నింపుతారు. అప్పుడు షిప్ నీటిలో తేలినాక బయటికి తెస్తారు. అలాగే స్టీల్ ప్లాంట్‌లో ఇనప ఖనిజాన్ని కరిగించటం, శుద్ధి చేయటం రకరకాల ఆకారాలలో పోత



గారు. అలాగే చెప్తాను" అన్నాడు.

మొత్తానికి సప్లిమెంటరీ పరీక్షలు అయిపోయినాయి.

యూనివర్సిటీ నుంచి పేపర్ వాల్యూయేషన్ ఆర్డర్స్ శ్రీనివాస్‌కి, లింగారెడ్డికి వచ్చాయి. ఇద్దరూ రిలీవ్ అయి యూనివర్సిటీ ఎగ్జామ్ బ్రాంచిలో రిపోర్ట్ చేసారు. అవసరాన్ని బట్టి పేపర్లను దిద్దటం కోసం లెక్చరర్లను పిలుస్తారు. ప్రతి ఆన్సర్ పేపర్‌కు ఇంత అని ప్రతిఫలం దిద్దిన వారికి ఇస్తారు. ఇంగ్లీష్ సబ్జెక్టుకి ఎక్కువ గిరాకీ ఉంటుంది. ఎందుకంటే, అందులో ఎక్కువ మంది తప్పుతూ ఉంటారు. ఆన్సర్ పేపర్ల సంఖ్యను బట్టి కొంతమందికి ఎక్కువ రోజులు పని ఉంటుంది. బయటి ఊళ్ళనుంచి వచ్చిన వాళ్ళకు వాల్యూయేషన్ ప్రతిఫలమే కాక టి.ఎ, డి.ఎ.లు కూడా ఇస్తారు. లోకల్ వాళ్లకి అదనంగా కన్వేయన్స్ అలవెన్స్ ఇస్తారు. ఈ వాల్యూయేషన్ డ్యూటీ పడ్డ వాళ్లని చూసి పడని వాళ్ళు కొద్దిగా ఈర్ష్యపడతారు.

పేపర్ వాల్యూయేషన్ శ్రద్ధగా, జాగ్రత్తగా చేయాల్సిన పని. రోజుకి 30 పేపర్లను మాత్రమే దిద్దాలి. అది రూలు.

దాదాపుగా ప్రతి పదిమందికి ఎగ్జామినర్లకు ఒక చీఫ్ ఎగ్జామినర్ ఉంటాడు. సాధారణంగా కొశ్చన్ పేపర్ సెట్ చేసిన వ్యక్తే మొదట చీఫ్‌గా ఉంటాడు. వాల్యూయేషన్ మొదటి రోజునే మీటింగ్ పెట్టి స్కీం ఆఫ్ వాల్యూయేషన్‌ను చీఫ్ ఇస్తాడు. ఎగ్జామినర్ల సంఖ్య ఎక్కువ ఉంటే అదనపు చీఫ్‌ఎగ్జామినర్లు ఉండవచ్చు. ప్రతి ఎగ్జామినర్ తను దిద్దిన పేపర్లలో 10%, అంటే కనీసం మూడు పేపర్లను పరిశీలన కోసం చీఫ్ ఎగ్జామినర్‌కు చూపించాలి. చీఫ్ ఎగ్జామినర్ ఆ పేపర్లను చూసి ఎగ్జామినర్ ఎలా దిద్దుతున్నాడు అనేది అసెస్ చేయాలి. అంటే లూజుగా దిద్దుతున్నాడా, చాలా కఠినంగా దిద్దుతున్నాడా గమనించాలి. కొంతమంది ఎగ్జామినర్లు ఆన్సర్ పేపర్ చూడకుండానే మార్కులు ఎక్కువగా వేయటం లేక తక్కువ వేయటం చేస్తూ ఉంటారు. అటువంటి వాళ్ళను పట్టుకొని వారికి తగిన సూచనలను ఇవ్వటం చీఫ్ పని.

తన సూచనలను చెప్పినా, పాటించకపోతే వాల్యూయేషన్ డ్యూటీ నుంచి రిలీవ్ చేయించవచ్చు. ఇన్ని నిబంధనలు ఉన్నా కొంతమంది ఎరాటిక్ వాల్యూయేషన్ చేయటం శ్రీనివాస్ గమనించాడు. ఒక కొత్త యంగ్ లెక్చరర్ మొదటిరోజున ఒక్కొక్క పేపర్‌కు పావుగంట టైము తీసుకున్నాడు. పది పేపర్లు మాత్రమే దిద్దగలిగాడు. అటువంటిది వారం రోజులు తిరగకుండానే రెండు గంటలలో 30 పేపర్లు దిద్ది వెళ్ళిపోవటం చూసి శ్రీనివాస్ ఆశ్చర్యపడ్డాడు. చీఫ్ దానిని గమనించి బాగా మందలించాడు. బాగా అనుభవం ఉన్నవాళ్ళు కూడా మొదటి రోజున గంటకు ఏడెనిమిది పేపర్లకంటే ఎక్కువ దిద్దలేరు. నాలుగు రోజులు గడిచాక స్పీడు పెరిగినా గంటకు పది పేపర్లు మాత్రమే దిద్దగలరు. అయితే ఈ స్పీడు ఆన్సర్ పేపర్ల క్వాలిటీని బట్టి కూడా ఉంటుంది. ఆన్సర్ పేపర్‌లోని వ్రాత చక్కగా ఉన్నా, ఆన్సర్లు వరుస క్రమంలో ఉన్నా స్పీడు పెరుగుతుంది. అలా కాక వ్రాత సరిగ్గా లేకున్నా ఒక పద్ధతిలో ఆన్సర్లను రాయకున్నా స్పీడు తగ్గుతుంది.

కొంతమంది అన్ని కొశ్చన్లకు మళ్ళీ మళ్ళీ రకరకాల ఆన్సర్లను రాస్తారు. రూలు ఏమిటంటే, అన్నింటిని వాల్యూ చేసి దేని మార్కులు ఎక్కువ ఉంటే ఆ మార్కులను పరిగణించాలి. ఇటువంటి పేపర్లు ఎగ్జామినర్‌కు తలకాయ నొప్పి తెప్పించి కసి పెంచుతాయి. పాపం ఎగ్జామినర్ కూడా మనిషే కదా. చక్కగా రాసిన పేపర్లు, అసలు రాయని బ్లాంక్ పేపర్లు అంటే ఎగ్జామినర్లకు తెగని ముద్దు. అయితే ఈ మధ్య డిస్క్రిప్టివ్ టైపు ఆన్సర్లు కాకున్నా ఆబ్జెక్టివ్ ఆన్సర్లు ఉండేటట్లుగా కొశ్చన్ పేపర్లు సెట్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. అవి ఇంకా ఆచరణలోకి రాలేదు. శ్రీనివాస్, లింగారెడ్డిల పని వారం రోజులలో ఐపోయాయి.

***

విద్యా సంవత్సరం మధ్యలోకి వచ్చారు కనుక క్లాసులు పుల్‌స్వింగ్‌లో నడుస్తున్నాయి. డిసెంబర్ చివరలో సెలవులు ఎక్కువ ఉంటాయి. ఫైనల్ ఇయర్ పిల్లలు ముంబై, గోవాలకు ఎస్కర్షన్ ట్రిప్ వారం రోజులకు ప్లాన్ చేసారు. ప్రిన్సిపాలుని పర్మిషన్ అడిగారు. కాలేజికి సంబంధం లేకుండా వాళ్లని వెళ్ళమని చెప్పాడు ప్రిన్సిపాల్. పిల్లలు ఒప్పుకోలేదు. తమతో పదిమంది అమ్మాయిలు కూడా వస్తున్నారు. కనీసం ఇద్దరు లెక్చరర్లు వెంట లేకపోతే తల్లితండ్రులు అమ్మాయిలను పంపరు, కనుక లెక్చరర్లను తమతో పంపాలని అడిగారు. కాలేజి తరఫున పంపాలి అంటే కమీషనర్ పర్మిషన్ కావాలి. ఆ పర్మిషన్ ఉంటే ఆన్ డ్యూటీ మీద లెక్చరర్లను పంపవచ్చును. అందుకని మీతో ఎవరు వస్తారో మీరే కనుక్కోండి, ఎవరు వస్తుంటే వాళ్ళ పేర్లతో పర్మిషన్ కోసం రాస్తాను అని ప్రిన్సిపాల్ చెప్పాడు.

పెద్ద పిల్లలైనా, చిన్న పిల్లలైనా విహార, విజ్ఞాన యాత్రలకు తీసుకొని వెళ్ళటం టీచర్లకు రిస్కుతో కూడుకున్న వ్యవహారం. చిన్న పిల్లలైతే, యాత్ర జరిగినన్ని రోజులు కంటికి రెప్పలా కాపాడాలి. పెద్ద పిల్లలైతే మాట వినరు. చెప్పకుండా మాయమవుతారు. మళ్ళీ కనపడేదాకా కంగారు పడుతూ ఉండాలి. ఏ మాత్రం తేడా వచ్చినా వెంట వెళ్ళిన స్టాఫ్ జవాబుదారి అవుతారు. ఈ గొడవంతా ఎందుకని పిల్లల వెంట వెళ్ళటానికి స్టాఫ్ ఎవరూ ఒప్పుకోలేదు. ఇక చూడండి. పిల్లలకు యమా కోపం వచ్చింది. ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ స్టాఫ్ డౌన్ డౌన్ అని కేకలు మొదలు పెట్టారు. రెండు రోజులు ఈ గొడవతోనే క్లాసులు జరగలేదు. మూడోరోజు కూడా గొడవతోనే ప్రారంభం అయింది. ప్రిన్సిపాలుకి దడ వచ్చింది.

కొంతమంది స్టాఫ్‌ని అడిగాడు. ఏం చేద్దామని. వాళ్ళు శ్రీనివాస్ అయితే బాగా మేనేజ్ చేస్తాడని అన్నారు. ఆయన శ్రీనివాస్‌ని పిలిచి "శ్రీనివాస్! మీరైతేనే ఈ పరిస్థితిని చక్కదిద్దగలరు. ఏదో ఒకటి చేయండి" అని రిక్వెస్ట్ చేసాడు. శ్రీనివాస్ సరే అని ఫైనల్ ఇయర్ పిల్లలను మీటింగుకు రమ్మనమని నోటీసు పంపాడు. వాళ్ళు వచ్చాక "డియర్ స్టూడెంట్స్! కాలేజికి సంబంధం లేకుండా మిమ్మల్ని వెళ్ళమంటే, స్టాఫ్ ఒకరిద్దరు లేకుండా అమ్మాయిలను వాళ్ళ పేరెంట్స్





పంపరని చెప్పారుట. ఐతే అమ్మాయిలు లేకుండా మీరు వెళ్తే వచ్చే నష్టమేమిటి?" అన్నాడు.

వెంటనే అమ్మాయిలు లేచి "అదేమిటి సార్ మాతో వస్తేమీకు వచ్చే ఇబ్బంది ఏమిటి? ఇప్పుడు కాకపోతే మేము కూడా ఎప్పుడు పోతాం? మీరు మా వెంట వస్తే మాకు చాలా బాగుంటుంది" అని ప్రాధేయ పూర్వకంగా అడిగారు.



అందువలన 90 శాతం పిల్లలు ఎగ్జామ్స్ రాసారు. ఇక వాటిని దిద్ది మార్కులను రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. పాపం పిల్లలను వంచగలిగారు కాని లెక్చరర్ల చేత దిద్దించటంకోసం ప్రిన్సిపాల్ జీతాలు ఆపు చేస్తానని బెదిరించాల్సి వచ్చింది. చివరికి మొత్తం ప్రక్రియ పూర్తి అయింది. ఇప్పుడు ఎక్జామ్స్ రాయని వాళ్లకు హాల్ టిక్కెట్లను ఇస్తే నెక్ట్స్ ఇయర్ తేలికగా తీసుకొంటారు. అందువలన ముందు ఇవ్వమని, వాళ్ళ చేత పరీక్షలు రాయించి మరీ ఇచ్చారు పరీక్షల ప్రహసనం పూర్తి అయేటప్పటికి కాలేజీ డే కోసం ఆటల, పాటల, ఇతర కల్చరల్ ఏక్టివిటీస్ పోటీలను పెట్టాల్సి వచ్చింది. శ్రీనివాస్ మెయిన్ యూనియన్ కన్వీనర్ కనుక అందరిని కో ఆర్డినేట్ చేస్తున్నాడు. పాటల పోటీలను నిర్వహించటానికి కాలేజ ఆస్థాన గాయకుడు కెమిస్ట్రి నారాయణమూర్తికి అప్పచెప్పారు. పాటల పోటీలను నిర్వహించటం కొద్దిగా కష్టం. ఎందుకంటే జడ్జీలుగా ఉండటానికి స్టాఫ్ ఓ పట్టాన ఒప్పుకోరు. జడ్జీగా ఉన్నవాడు అందరి పాటలు విని మార్కులు వేయాలి. మంచి పాటలు అయితే ఫరవాలేదు. కాని ఒకళ్ళని చూసి ఒకరు పాడటానికి పేర్లు ఇస్తారు. ఇందులో కూడా గ్రూపులు ఉంటాయి. తమ గ్రూపు వాడికి మార్కులు వేయకపోతే జడ్జీలను తిడతారు.

నారాయణ కాగితాలను పట్టుకొని ముందు రామలింగం దగ్గరికి వెళ్ళాడు. "సార్ మీ జడ్జిమెంట్ బాగుంటుంది. మీరే పాటల పోటీకి ప్రధమ న్యాయ నిర్ణేత'' అన్నాడు.

"ఇవాళో రేపో రిటైర్ అయేవాడిని, నేను దొరికానా. అయినా నాకు కడుపులో గుడగుడగా ఉంది. నేను పనికిరాను'' అన్నాడు రామలింగం.

"చక్రపాణి మంచివాడు. వెళ్లి అడుగు''

"పోనీ లెండి. పెట్టక పోయినా పెట్టే ఇంటిని చూపించారు'' అంటూ చక్రపాణిని అడిగితే ఒప్పుకొన్నాడు. ఇంకా ఇద్దరు కావాలి. సుభాష్ కూడా తేలికగానే ఒప్పుకున్నాడు. ఇక ఎవరూ ఒప్పుకోలేదు. శ్రీనివాస్ దగ్గరికి వచ్చి "ఇద్దరు ఒప్పుకున్నారు జడ్జీలుగా ఉండటానికి. మూడోవాడు దొరకటంలేదు'' అన్నాడు.

శ్రీనివాస్ శివయ్య సార్‌ని అడిగారా అన్నాడు'' అడిగాను. తనవల్ల కాదు అన్నాడు. మూడోవాడు దొరకకపోతే పాటల పోటీలను కాన్సిల్ చేయాల్సిందే''

"ఓ పని చేయండి. నేను వెంకట నరసయ్యను అడుగుతాను. ఆయన ఒప్పుకోకపోతే, ఇద్దరు జడ్జీలతోనే నడిపించండి'' అన్నాడు శ్రీనివాస్. సరే అన్నాడు నారాయణ. ఏ కళన ఉన్నాడో, వెంకట నరసయ్య వెంటనే ఒప్పుకున్నాడు.

***

పాటల పోటీలు మొదలయ్యాయి. ఎవరైనా బాగా పాడుతుంటే అంతా నిశ్శబ్దంగా వింటున్నారు. బాగా లేకపోతే గోల చేస్తున్నారు. ప్రిన్సిపాల్ సైలెన్స్ అని అరుస్తుంటే రామలింగం "వద్దు సార్, పాట బాగుంటే ఆటోమేటిక్‌గా సైలెన్స్ అవుతోందిగా'' అన్నాడు. మొత్తానికి పాటల పోటీలు ముగిసాయి. డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ లేడు. జూనియర్ కాలేజ డైరెక్టర్‌ని పిలిచి ఆటల పోటీల బాధ్యతను అప్పచెప్పారు. అవి కూడా అయ్యాయి. అమ్మాయిలకు ప్రత్యేకంగా రంగోలి పోటీలు పెట్టారు. వాటిలో అమ్మాయిల హడావిడి కంటే అబ్బాయిల సందడే ఎక్కువగా ఉంది. ఇక వ్యాస రచన, వక్తృత్వ పోటీలు కూడా జరిగాయి. ఒక్క వీటికి మాత్రం ఏ గోలా లేదు. ఎందుకంటే ఇందులో పాల్గొనేది, వాటిలో ఆసక్తి గల విద్యార్థులు మాత్రమే. ప్రేక్షకులు తక్కువగా ఉంటారు. మెరిట్ విద్యార్థుల జాబితా కూడా తయారైంది. ఇక ప్రతి కాలేజీకి కాలేజ డే ముందు వచ్చే సమస్య "ముఖ్య అతిథి'' ఎవరు. ప్రిన్సిపాల్ స్టాఫ్ మీటింగ్‌లో "ఈ సారి చీఫ్ గెస్ట్‌గా ఎవరిని పిలుద్దాం'' అన్నాడు. విశ్వనాథం "విద్యాశాఖ మంత్రిని పిలుద్దాం. ఆయన వస్తే మనకు కొత్త బిల్డింగ్ ఏమన్నా ఇస్తే లైబ్రరీ భవనం కట్టించవచ్చు'' అన్నాడు. "కానీ ఆయన కోసం ఇప్పుడు హైద్రాబాద్ వెళ్లి ఆయన డేట్ సంపాదించటం కష్టం. పైగా ఆయనను పదవి నుండి తప్పించే ప్రమాదముంది. ఆయనకు ముఖ్యమంత్రికి పడటం లేదని వింటున్నాం'' అన్నాడు ప్రిన్సిపాల్?

"నిజమే, మనం ఇప్పుడు పిలిచి, అప్పటికి ఆయన పదవిపోతే, మనం మాజీ మంత్రి అని అడ్రెస్ చేయవలసి వస్తుంది. అందుకని ఆయన వద్దు'' అన్నాడు శివయ్య.

"మన జిల్లా పరిషత్ ఛైర్మన్ సిద్ధారెడ్డి గారిని పిలుద్దాం''

"నువ్వు ఇవ్వాల్టి పేపర్ చూసావా. ఆయన జపాన్‌లో గ్రామీణాభివృద్ధిని అధ్యయనం చేయటానికి నలుగురు సభ్యులతో వెళ్ళారని పేపర్లో పడింది.''

"జపాన్‌లో స్టడీ ఏమిటి? నా మొహం''

"వదిలేయండి. ఇంకా ఎవరు?''

"మన కాలేజ కమీషనర్‌ని పిలిస్తే''

"ఎందుకు? కోరి తలకాయ నొప్పి తెచ్చుకోవటం''

"పోనీ, మన జిల్లా కలెక్టర్‌ని కాని, పోలీసు సూపరింటెండెంట్‌ని కాని పిలిస్తే''

"వాళ్ళు వస్తామని చెపుతారు. కాని ఆ సమయానికి ఏదో అర్జెంట్ పని తగుల్తుంది. సారీ కూడా చెప్పరు''

చక్రపాణి "మేము ఖమ్మంలో చదివేటప్పుడు ఇది ఒక సమస్యే కాదు'' అన్నాడు.

"ఎందుకని''

"ఎందుకంటే, అప్పుడు కాలేజీలలోవిద్యార్థి ఎన్నికలు ఉండేవి. మా కాలేజీలో పి.డి.ఎస్.యు వాళ్ళ పానల్ ఎక్కువగా ఎన్నిక అయ్యేది. వాళ్ళు ప్రతి సంవత్సరం, వామపక్ష రాజకీయ నాయకులను మాత్రమే అతిథులుగా పిలిచేవాళ్ళు. వాళ్ళ ఉపన్యాసాలు కూడా ఒకేరకం పడికట్టు పదాలతో సాగేది. "శాస్త్రీయ విద్యా విధానం'' అనే వాళ్లు. ఇండియాలో ఇంగ్లీషు విద్యా విధానంలో ప్రవేశపెట్టిన లార్డ్ మెకాలేతోప్రారంభించి ప్రస్తుత అశాస్త్రీయ విద్యా పద్ధతిని గుమస్తా విద్యా విధానం అంటూ విమర్శించే వారు. అప్పటి ప్రభుత్వ విధానాలను అవకతవకమైనవాటిగా ఒక్కొక్క దానినే తిట్టిపోస్తూ, అట్టి పరిస్థితులలో మనం కాలేజ డే ను జరుపుతున్నామని చెప్పేవారు. మా సారు ఒకాయన ఆ చెప్పడాన్ని పూజతో పోల్చేవాడు. ఎందుకంటే



వాళ్ళకి క్రైము ఎక్కువ కేటాయిస్తారని పెళ్ళి అయినాక తెలిసింది. అది అబద్ధమని. ప్రతి భార్యకి అనిపిస్తుంది, తన భర్త క్రైమంతా తనకే కేటాయించాలని. కాని ఇప్పుడు తెలిసింది అలా కేటాయించి ఉంటే ఆయనకు నా మెప్పు ఒక్కదానిదే లభించేది. కాని ఇప్పుడు ఇంత మంది మెప్పును ఆయన పొందగలిగారంటే, నేను చేసిన త్యాగం వల్లనే కదా... అంటే నాకు ఆ మెప్పులో భాగం ఉన్నట్లేగా'' అని ముగించి కూర్చున్నది. అంతా బాగా మాట్లాడావని చప్పట్లు కొట్టారు.

శ్రీనివాస్ రాగిణి చెవిలో''అదరగొట్టేసావు. భయపడతావేమోనని భయపడ్డాను'' అన్నాడు. రాగిణి నవ్వింది.

ప్రిన్సిపాల్ మైకు అందుకొని "ఇక మనమంతా ఎదురు చూస్తున్న శ్రీనివాస్ ఉత్తేజకరమైన ఉపన్యాసం విందాం. తరువాత ఆ దంపతులకు సన్మానం ఉంటుంది'' అన్నాడు.

శ్రీనివాస్‌లేచి అందరికీ నమస్కరించి "ఇక్కడ నాకు రెండు రకాల గురువులు ఉన్నారు. ఒకరు నాతోటి సహాధ్యాపకులు. రెండు అందరికీ విద్యార్థులుగా కనపడుతున్న మీరు. ఔను. నేను నిజమే చెపుతున్నాను. మనిషి నిత్య విద్యార్థి. కొంతమందిని చూసి ఎలా ఉండాలో నేర్చుకోవాలి. కొంత మందిని చూసి ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. మిమ్మల్ని చూసి ఒక టీచర్ ఎలా ఉంటే స్టూడెంట్స్‌కి దగ్గరవుతాడో నేర్చుకొన్నాను. ఇంకా నేర్చుకుంటూనే ఉన్నాను. జ్ఞాన దాహానికి తృప్తి లేదు. అలా అని ఎప్పుడూ ఏడుపు మొహం పెట్టుకొని ఉండకూడదు. సాధించిన దానితో తృప్తి పొందాలి. సాధించవలసిన దాని కోసం ఆర్తి ఉండాలి.

నాకు నా టీచర్ ఉద్యోగం అంటే చాలా ఇష్టం. ఎందుకంటే ఇక్కడ ఉండేవి ఫైల్స్ కావు. లైఫ్స్. కాలేజి జీవితం అత్యంత ఆనంద దాయకమైనది. మామూలుగా అటువంటి జీవితం యు.జి.తోనో పి.జి.తోనో అయిపోతుంది. కాని టీచర్‌కి సర్వీస్ చేసినంతకాలం ఉంటుంది. నేను పి.జి. అయిన తరువాత ఈ ఉద్యోగంలో ఏడు సంవత్సరాలు సంపూర్ణ ఆనందం అనుభవించాను. ఇందులో సమస్యలు ఉండవా అని కాదు. ఆ మాటకు వస్తే ఎంత చిన్న ఉద్యోగంలో అయినా సమస్యలు ఉంటాయి. వాటిని అధిగమించటంలోనే ఆనందం ఉంటుంది. లేకపోతే జీవితం నిస్సారం అవుతుంది.

సివిల్స్ రాయాలన్న కోరిక మొదట్లో నాకులేదు. ఎలక్షన్ డ్యూటీలో వున్నప్పుడు నన్ను చూసి ఒక తహసిల్దార్ పరోక్షంగా పెళ్ళి ప్రతిపాదన తెచ్చాడు. అప్పటికి నేను ఉద్యోగంలో చేరి రెండు నెలలే అయింది. అందువలన ఆ ప్రపోజల్‌ను తప్పించుకోవటానికి సివిల్స్ సాధించాకే పెళ్ళి అని చెప్పాను. అప్పట్లో, ఇప్పుడు కూడా, ఖాళీగా ఉన్న గ్రాడ్యుయేట్‌ని ఏం చేస్తున్నావు అంటే ఐ.ఎ.ఎస్. రాస్తున్నాను అని చెప్పటం ఒక ఫాషన్. దాని ప్రకారమే చెప్పి అప్పుడు తప్పించుకొన్నాను. అప్పుడే ఎలక్షన్ మీటింగ్ కండక్ట్ చేసిన కలెక్టర్ టీచర్‌గా చేసిన వాడే. బహుశా ఆయనను చూసే అలా చెప్పానేమో. అప్పటి నుంచి ఆ కోరిక కలగా మారింది.

సివిల్స్ కాకుండానే పెళ్ళి చేసుకున్నాను. నెమ్మదిగా కలను నిజం చేయాలనే తపన మొదలైంది. దానికోసం చదవటం మొదలుపెట్టాను. చదువుతూంటే తెలిసింది. ఏమిటంటే "తెలిసినది అవగింజంత, తెలియనిది కొండంత'' అని. ఇంకా ఇంకా చదివాను. ఇప్పుడు ఐ.ఆర్.ఎస్. సాధించాను. రేపు ఐ.ఎ.ఎస్. సాధిస్తాను. వీలు అయితే ఇండియన్ ఫారిన్ సర్వీస్ సాధిస్తాను'' ఒక్క క్షణం ఆపాడు. అందరు చప్పట్లు కొట్టారు. చప్పట్లు ఆపమన్నట్లు సైగ చేసి "ఇవి సాధించినంత మాత్రాన గొప్పకాదు. మహాత్మాగాంధి ఐ.సి.ఎస్.పాస్ కాలేదు. క్లాసులో కూడా ఆయన సాధారణ విద్యార్థే. కాని ఆయన వ్యక్తిత్వం వలన మహాత్మా అయ్యాడు. ఆయన రాసిన పుస్తకాలు చదవండి. జీవితం తెలుస్తుంది.

దేశం కాని దేశంలో అక్కడి అణగారి పోతున్న ప్రజల కోసం అద్భుతమైన పోరాట విధానాన్ని రూపకల్పన చేసి చివరివరకు పోరాడాడు. అదీ పట్టుదల అంటే. ఏ పనిని అయినా కష్టపడి కాదు ఇష్టపడి చేయాలి అనే డైలాగ్ ఈ మధ్య వింటున్నాం. కాని కేవలం ఇష్టపడితే సరిపోదు. ఇష్టపడిన దానిని కష్టపడి సాధించాల్సిందే. ఊరికే, ఇష్టపడ్డాం కదా అని చేతిలోకి రాదు. భయం ఉండాలి. పిరికితనం ఉండకూడదు. భయం ఉంటే సమస్యను ఎదుర్కొనే ప్రయత్నాలను జాగ్రత్తగా చేస్తారు. పిరికితనం ఉంటే అసలు ఎదుర్కొనే ప్రయత్నం చేయకుండా పారిపోతారు. మనవాళ్ళు ఊరికే చెప్పలేదు. "తన కోపమే తన శత్రువు తన శాంతమే తనకు రక్ష'' అని. మీ పట్ల ఇతరులు ఎలా ఉండాలి అని మీరు కోరుకుంటారో అలా మీరు ఇతరుల పట్ల అలా ఉండాలి. దీనిని "క్రాస్ థింకింగ్'' అంటాం. ఎప్పుడూ గుర్తుంచుకోండి. "నోరా వీపుకి తేకే'' అని. మాట మెత్తగా, చేత గట్టిగా ఉండాలి. నా మాట, నా చేత ఎలా ఉంటాయో మీ అందరికీ తెలుసుగా. ఇలా చెప్పమంటే గంట కొట్టేదాకా చెపుతూనే ఉంటాను. అలవాటు కదా'' అని నమస్కరించి కూర్చున్నాడు. చప్పట్లు ఐదు నిముషాల దాకా ఆగలేదు.

పిల్లలు "వుయ్ మిస్ యు సార్'' అని అరుస్తూనే ఉన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ దంపతులకు శాలువా కప్పి దండ వేసి సన్మానించారు. మోయలేనన్ని దండలు, బొకేలు వచ్చాయి. బరువైన హృదయాలతో ఇళ్ళకు బయల్దేరారు.

(అయిపోయింది)

**Printed and Published by O.Thomas on behalf of Deccan Chronicle Holdings Limited, Printed at Deccan Chronicle Press at Plot No.9 Alwal Village, Vallabh Nagar Taluk, Malkajgiri Mandal, Rangareddy Dist., AP & Published at 36 S.D.Road, Secunderabad-500 003, A.P.**

**Editor: T.Venkattram Reddy, Phone: 040-27802346.**